# రచయిత!...

రచన:
శ్రీ సుసర్ల సర్వేశ్వర శాస్త్రి.

సెలవలకు ఆ ఊరు వెళ్ళగానే తెలిసిన వార్త విని ఆశ్చర్య పోయాను!

సుందర్రావు పెద్ద రచయితని నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు చెప్పారు.

అయితే అంత ఆశ్చర్యం ఎందుకయ్యా అంటారేమో?

మేం చదువుకున్నప్పుడు తెలుగులో ఎవరికైనా తక్కువ మార్కులు వచ్చాయంటే అవి సుందర్రావుకే. స్కూలు ఫైనల్ మూడు సార్లు అందులోనే తప్పాడు.

ఒకవేళ రచనలు ఇంగ్లీషులో చేస్తున్నాడేమోనని మీరు ప్రశ్నించవచ్చు! కాని తెలుగులోనే ఓ కథ రాయడం, అది అచ్చవడం జరిగింది!

ఒక విషయం మాత్రం నేను అంగీకరిస్తాను. సుందర్రావుకి రచనలు చేయాలనే అభిలాష చాలాకాలం నుంచి ఉంది. అచ్చులో తనపేరు చూసుకోవాలనే కండూతి విపరీతంగా పెరుగుతుండడంతో ఏవేవో రాసి పంపినా వెంటనే తిరిగి వచ్చేసేవి. ఆ రచనల్లో అపరిపక్వత స్పష్టంగా కనిపిస్తున్నా పట్టువదలని విక్రమార్కుడిలా పంపుతూనే ఉండేవాడు. చివరకు విసిగిపోయి కొన్నాళ్ళపాటు రచనలు చేయడం ఆపేసాడు. తరువాత ఉద్యోగాల కోసం అందరం విడిపోయాం. మళ్ళీ ఇన్నాళ్ళకు మా ఊరు రాగలిగాను.

మొత్తం మీద సుందర్రావు మంచి కృషి చేసి మళ్ళీ రచనా వ్యాసాంగం ప్రారంభించాడన్న మాట. నా చిన్ననాటి స్నేహితుడు రచయిత అయ్యేడంటే నాలాంటి వాడికి ఎంత గౌరవం! నా అంతస్తు పెరుగుతుంది కదా! ఫలానా రచయిత మా క్లాసు మేటే అని చెప్పుకోవచ్చు.

వాడ్ని కలుసుకోడానికి రెండు రోజులు ప్రయత్నించాను. కాని కుదర్లేదు.

ఎలా అయితేనేం మూడో రోజు రోడ్డుమీద అకస్మాత్తుగా కనిపించాడు. ఎవరితోనో చేతిలో కాగితాలు పట్టుకుని మాట్లాడుతున్నాడు. చాలా దూరం నుండి చూసాను.

నాకు చాలా ఆనందం కలిగింది! వాడి వేషమే మారిపోయింది!

స్కూలు వదిలినా సూటు వదలని సుందర్రావు ఇప్పుడు కళ్ళలాల్చి, షరాయి, మెడలో మప్లర్, భుజానికి పుస్తకాల సంచితో కనిపిస్తున్నాడు!

బహుశా 'రచయితకి ఆ విధమైన దుస్తులు ఉండాలేమో! మనబోటి వాళ్ళకు తెలియదుగా!

వాడ్ని కలుసుకోవాలని ముందుకు నడిచాను. అయితే సుందర్రావు నన్ను చూసి చూడనట్లే వేగంగా పక్క సందులోకి వెళిపోయాడు. నన్ను పోల్చలేదేమోనన్న అనుమానం కలిగింది.

అంతలో సుందర్రావుతో మాట్లాడిన రామం నన్ను కలిసాడు.

'ఏరా! సుందర్రావు నన్ను మరిచిపోయాడా?' పలుకరించకుండానే వెళ్ళిపోయాడు!

'నిన్ను చూసే ప్రక్కకు తప్పుకున్నాడు.

వాడు నీకేమైనా బాకీ ఉన్నాడేమో తప్పించుకు తిరుగుతున్నాడనుకుని నేనూ ఊరుకున్నాను'

'అలాంటిదేమి లేదే! వాడేదో రచనలు చేస్తున్నాడని తెలిసింది. ఆ విషయాలు మాట్లాడదామనుకున్నాను'

చిన్ననాటి విషయాలు కొన్ని ముచ్చటించాక ఇద్దరం విడిపోయాం.

సుందర్రావు వైఖరినాకు ఇంకా ఆశ్చర్యంగానే ఉంది. వాడిలాంటి ప్రఖ్యాత రచయిత నాలాంటి సామాన్యుడితో నడిరోడ్డుమీద మాట్లాడితే పరువుపోతుందా!

నిజం చెప్పొద్దూ నాకు మహా కోపం వచ్చేసింది. వాడి జెల్లు (వాడి చొక్కాకు ఉందో, లేదో తెలియదనుకోండి) పుచ్చుకుని నాలుగు ఎడా-పెడా లాగాలనిపించింది.

వాడు దొరకందే ఏమనుకున్నా లాభం ఏమిటి? అదీగాక వాడి సానుభూతి పరులు, అభిమానులు ఎవరైనా ఆ ప్రాంతంలో వుంటే ముందు నాకు ప్రమాదం. అంచేత ఆ ప్రయత్నం మానుకున్నాను.

వీడి సంగతి రాజుగాడ్ని అడిగి తెలుసుకోవాలని వాడి దగ్గరకు బయలుదేరాను.

ఇక్కడ మా రాజు సంగతి టూకీగా చెప్పాల్సి వుంది. నాటకశాలలో వేషాలు వేస్తూ, ఎలాగైనా సినిమానటుడు అయిపోవాలని ఉబలాట పడుతూ, నటీనటులు 'కావలెను' అనే ప్రకటన పడినప్పుడల్లా దరఖాస్తు చేయడం ప్రారంభించాడు. చివరకు ఒక సినిమాలో అవకాశం దొరికింది గాని వీడే ఆ కంపెనీ వాళ్ళకు డబ్బులు ఇచ్చుకోవలసి వచ్చింది. ఇంతా చేస్తే ఐదురీళ్ళ చిత్రం పూర్తివగానే కంపెనీ ఎత్తేసారు. కొన్నాళ్ళు మద్రాసులోనే మకాం వేసి సినీఫీల్డ్ అసలు రంగు తెలుసుకున్నాక స్వంత ఊరు తిరిగి వచ్చి తండ్రి సలహా మీద వ్యాపారం చేసుకుంటున్నాడు.

ఇంటికెళితే రాజు బజార్లోకి వెళ్ళాడన్నారు.

నా ఆత్రుతకు తగినట్లుగానే ఆలస్యం జరుగుతోంది.

మొత్తం మీద రాజుగాడ్ని బజారులో పట్టుకున్నాను.

వాడు నన్ను వాళ్ళషాపుకి తీసుకువెళ్ళాడు. వాళ్ళ తమ్ముడు వీడికి అప్పగించి వెళిపోయాడు. కొంత సేపటికి గాని వాడికి తీరుబడి కాలేదు.

అంతవరకూ బిగపట్టుకున్న నేను ఇక ఆగలేక పోయాను.

'ఒరే సుందర్రావు రచయిత అయ్యాడంటే నాకు ఆశ్చర్యంగా వుంది. నిన్న లైబ్రరీలో వాడికథ పాత పత్రికలో చదివాక అంతబాగా రాసినందుకు సంతోషం కలిగింది. అయితే నన్ను చూసి కూడా పలుకరించకుండా వెళి పోవడం నాకు బాధగా వుంది'

'సుందర్రావు పేరుతో కథ పడిన మాట వాస్తవమే' అయితే దాని వెనక ఓ పెద్ద కథ ఉంది.

నేను ఒకనాడు షాపులో కూర్చుని ఉండగా సుందర్రావు ఒక పత్రిక చూపిస్తూ 'చూడవోయ్ నా కథ పడింది' అన్నాడు.

సంతోషంతో కథ చదివాను. కథాగమనం బాగుంది తప్పులు లేకుండా వాక్యాలు రాసే అలవాటు లేని అతను ఇంత బాగా కథ రాయగలిగాడంటే అజ్ఞాతంగా ఎంతో కృషి చేసి ఉండాలనిపించింది.

ఆ కథ రాయడానికి ఎంత కృషి జరిందో వివరిస్తున్నాడు సుందర్రావు.

అంతలో ఆరు నెలల క్రిందట ట్రాన్స్‌ఫరై వచ్చిన రామనాధం మేష్టారు వచ్చారు. ఆయన ప్రతి నెలా మా షాపులోనే సరుకులు కొంటారు.

ఆయన చేతిలో కూడా అదే పత్రిక ఉంది.

'రాజుగారూ చిన్న విచిత్రం జరిగింది. రెండు సం॥ల క్రిందట త్వరలో క్రొత్తగా ప్రారంభించ బోయే ఒక పత్రికకు మా అబ్బాయి ఒక రచన పంపాడు. వాడు రచనలు చేయడం క్రొత్త రచయితలను ప్రోత్సహిస్తారని దానికి పంపాడు. కొన్నాళ్ళకి వాడికి దూర ప్రదేశంలో ఉద్యోగం రావడంతో వెళిపోయి ఈ రచన సంగతే మరిచి పోయాడు. తరువాత ఆ పుస్తకం విడుదల అయిందో లేదో తెలియదు.

అయితే అనుకోకుండా ప్రముఖ పత్రికలో తాను రాసిన కథ వేరొకరి పేరుతో ప్రచురింప బడడంతో ఆశ్చర్యంతో నాకు ఉత్తరం రాసాడు. వాడు రాసిన రచన యొక్క చిత్తు ప్రతి ఉందేమో చూడమన్నాడు. అది పాత పెట్టెలో దొరికింది. కాని చాలా భాగం పాడై పోయింది. కొద్దిపాటి మార్పులతో ఆ రచన ప్రచురించబడింది.

ఆయన చెప్పడం ముగించేసరికి సుందర్రావు అక్కడ లేడు. తరువాత వాకబు చేయగా కొన్ని విషయాలు తెలిసాయి. వీడికి మొదట్నుంచి పత్రికల్లో పేరు చూసుకోవాలనే తపన ఎక్కువని గ్రహించి కొందరు పత్రికను ప్రారంభించ మని సలహా ఇచ్చారు. కొంతమంది పుస్తకం ప్రారంభించడానికి సన్నాహాలు చేసి రచనలు ఆహ్వానిస్తూ ప్రకటనలు ఇవ్వగా అనేక మంది వర్ధమాన, క్రొత్త రచయితలు రచనలు పంపించారు.

ఆరేబియా సముద్రం ఈదడం సులభం కావచ్చునేమో గాని (తెలుగులో) పత్రిక నడపడం సులభం కాదని గ్రహించి మొదటి సంచిక విడుదల కాగానే రెండో సంచిక విడుదల చెయ్యలేక సలాంకొట్టి నిలుపు చేసారు.

తిరుగు స్టాంపు పెట్టని రచనల్ని మన వాడు మూటగట్టి తెచ్చేసుకుని వాటికి మార్పులు చేస్తూ పంపడం ప్రారంభించి నట్లుంది.

మరోసారి ఈ విషయమే సుందర్రావుని అడిగితే నామీద విరుచుకు పడ్డాడు. రచనలన్నీ తిప్పి పంపేసామని. తాను రచయితగా పేరు తెచ్చుకోడం చూసి అసూయతో ఈ ప్రచారం చేస్తున్నానని నిందించాడు. అప్పట్నుంచి నాతో బాగా సన్నిహితంగా ఉన్న వాళ్ళతో మాట్లాడడం మానేసాడు.

అంతలో షాపులో పనిచేసే కుర్రాడు కాఫీలు తెచ్చాడు.

'అయితే మళ్ళీ సుందర్రావు రచనలు చెయ్యలేదా!'

'భయపడినట్లున్నాడు. మళ్ళీ ఏ రచనలు రాలేదు, ఎవరైనా అడిగితే తానొక నవలే రాయబోతున్నట్లు చెబుతున్నాడట. అప్పుడప్పుడు ఏదో రాసానంటూ బలవంతంగా కొంతమందికి తాను రాసింది వినిపించే ప్రయత్నం చేయబోతుంటే భరించ లేక కొందరు వాడు రాసింది బాగా డబ్బున్న వాడికెవరికైనా అంకిత మిస్తే అవి ఆటోమేటిక్‌గా అచ్చయి పోతాయని సలహా ఇచ్చారుట. ఆ ప్రయత్నంలో వున్నాడేమో తెలియదు'.

(మినీ కథ)

# చీకటి మనుషులు

రచన :
శ్రీ బి.వి.డి. ప్రసాదరావు

వాళ్ళిద్దరూ రహస్య ప్రేమికులు! వాళ్ళలో-

అతను...రాజారావు ఓ ప్రయివేట్ కంపెనీ మానేజర్. పెళ్ళైంది. ఒక బాబు.

ఆమె...రమణి. రాజారావు పి.ఏ. పెళ్ళైంది. భర్త వెంకట్రావు, కొడుకు రాజా, ఓ బస్సు ప్రమాదంలో చనిపోయారు, రెండేళ్ళ క్రితం.

మానసిక బలహీనతలకు, పరస్పర ఆకర్షణలకు ఇద్దరూ లోనై, ప్రేమికులై పోయారు!

వీళ్ళ రహస్య ప్రేమను పసిగట్టిన వాళ్ళలో గోపాల్రావు ఒకడు. గోపాల్రావ్ ఓ నిరుద్యోగి బి.ఏ. చదివాడు. టైపు, షార్ట్ హేండ్ పాసయ్యాడు. ప్చ్ ఎక్కడా, ఎలాంటి జాబ్ అతనికి దొరకలేదు. పిచ్చి కుక్కలా రోడ్డున పడ్డాడు. యాదృచ్ఛికంగా రాజారావు-రమణీల ప్రేమ వ్యవహారం అతని కంటపడింది. అటుపై వాళ్ళనే అనుసరించడం మొదలు పెట్టాడు. వాళ్ళ కథనంతా జీర్ణించుకున్నాడు. చిరునవ్వు నవ్వుకున్నాడు తృప్తిగా.

ఆరోజు-ప్రతిరోజులాగే, రాజారావు, రమణి పార్కులోకి వచ్చారు. ఓ మూలగా, జాజి పొదలచాటున కూచున్నారు. మాటల్లోకి దిగారు, చీకటి పడుతూండగా, రమణి వడిలోకి వాలేడు రాజారావు. రమణి అతని మీదకు కాస్త వంగింది. ఈ సమయం కోసమే ఎదురు చూస్తూన్న గోపాల్రావు, మల్లె పొదలచాటు నుంచి ముందుకు వచ్చి, తన చేతిలోని కెమేరాకు పని చూపించాడు. ఫ్లాష్ వెలిగింది, ఆరింది. క్షణకాలంలో.

ఉలిక్కిపడ్డారు ప్రేమికులు. తమ ఎదురుగా వున్న గోపాల్రావును చూసి, లేచి, నించున్నారు సన్నగా అదురుతూన్న గుండెలతో.

గోపాల్రావు-'మీ ఫోటో తీశాను. మీ రహస్యం బయటపెడతాను. ఏదైనా అనుకోండి - నేనడిగింది ఇచ్చేస్తే, మీ ఫోటో నెగటివ్ మీకిచ్చేస్తాను. లేదా, మీ ఫోటోను మీ ఇళ్లల్లో, ఆఫీస్‌లో చూపిస్తాను. క్లుప్తంగా చెప్పాడు, సంభాషణను పెంచే ఇష్టం లేక.

ప్రేమికులు మొహాలు చూసుకున్నారు.

'ఏంకావాలి?' రాజారావు నెమ్మదిగా అడిగాడు.

'మీవద్ద నున్నవి'

మళ్ళీ ప్రేమికులు మొహాలు చూసుకున్నారు. కళ్ళతో మాట్లాడుకున్నారు.

'ప్లీజ్' ఇద్దరూ ఒకేసారి అన్నారు ప్రేమికులు.

చివరికి - రాజారావు, తన చేతి వాచీని, మెడలోని ఒక వరుస బంగారం గొలుసును, చేతి ఉంగరాలను, జేబులోని పర్సును...రమణి తన చేతి వాచీని, మెడలోని రెండు వరుసల బంగారం గొలుసును, ముక్కు పుడకను, చెవి

---

సుందర్రావు అచ్చుకండూతికి నవ్వొచ్చింది, అంతలోనే జాలివేసింది.

మేట్నీసినిమాకి అడ్వాన్సు బుకింగ్‌కు వెళ్ళాలని జ్ఞాపకం రావడంతో థియేటర్ వైపు బయలుదేరాను.